## పంచరంగుల వల

ఈ మధ్య మూడు ముచ్చ టయిన కథలు నా దృష్టిని ఆకర్షించాయి. నాగపూర్‌లో ఆక్కూయాదవ్ ఆనే గూండానిఅరెస్టు చే శారు. ఇంకా పోలీసు స్టేష న్‌లో వుండగానే ఆ ప్రాంతంలోవుంటున్న ఆడవాళ్ళందరూ మూకవుమ్మడిగావచ్చిఆక్కూయాదవ్‌నుఅక్కడికక్కడేకబాదచంపారు.కారణంఆమహానుభావుడుఆలవోకగా, యిష్టారాజ్యంగాన వాడలోని ఎందరో ఆడవాళ్ళ శీలాన్ని చెరిచాడు. పురాణాల్లొ నరకాసురుడు,బకాసురుడు వంటి వాళ్ళని కూడాయిలా ఎవరూ చేసినట్టు మనం చదవలేదు.కొందరు స్త్రీలని పోలీసులు ఆరెస్టు చేశారు. ఆందరినీ ఆరెస్టు చెయ్యమని మహిళలు నినాదాలు చేసి ఆరెస్టు ఆయారు.

తమిళనాడులో 31 సంవత్సరాల ఆందమయిన సొగసులాడి–జయలక్ష్మి –అరెస్టయింది.ఆమె పేర్లు, ఉద్యోగాలతోసహా రెండు డజన్ల మంది పోలీసులతో సంబంధాలు పెట్టుకున్న కథలు చెప్పింది. కనీసం పది మందితో కాపురంచేసింది. ఇందులో డీయస్పీలూ,యస్పైలూ,కానిస్టేబుళ్ళూ వున్నారు. కొందరు ఆవిడకి నగలు చదివించారు.కొందరు ఆస్తులు సంపాదించిపెట్టారు. కాని ఎవరూ–తేలు కుట్టిన దొంగల్లాగ–నోరు కదపకుండా వున్నారేకానిఆమె చెప్పినదాన్ని ఖండించలేదు.అందమైన ఆడ నేరస్తురాలు వీధిన పడి గోత్రాలు చదివితే–చాలామంది జీవితాలు కుక్కలు చింపిన విస్తర్లు ఆవుతాయని 'వార్త'లు చదవుకొనే మనలాంటి వాళ్ళం ఆనుకోవలసివస్తుంది.

బొంబాయిలో షబానా ఆనే ఆమ్మాయి 1999లో రిజ్వాం గులంనబీ సయ్యద్ గారిని పెళ్ళి చేసుకొంది. ఆమెకిమూడేళ్ళ కూతురుంది. ప్రస్తుతం కడుపుతోవుంది. సయ్యద్ గారు ఖతార్‌లో నౌఖరీకి వెళ్ళాడు. ఆమె ఆత్తమామలు యిక్కడ ఆమెని రాసి రంపాన పెడుతున్నారని కుర్లాం పోలీసుస్టేషన్‌కి వచ్చి పిర్యాదు చేసింది. పోలీసులు సయ్యద్‌గారిని ఫోన్‌లో పట్టుకొని–విషయం చెప్పి–ఫోను షబానాకి యిచ్చారు. సయ్యద్‌గారు ఫోన్‌లోనే షబానాకి మూడుసార్లు 'తలాక్,తలాక్,తలాక్' చెప్పేసి విడాకులిచ్చేశారు! ఇంటర్నేషనల్ కాల్ ద్వారావిడాకుల సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవచ్చని 'ముస్లిం' న్యాయాన్ని సమర్థించే పెద్దలు వూహించకపోవచ్చు!

–ఇవన్నీ మారుతున్న కాలందృష్ట్యా ఆవినీతిలో ఆందమయిన మలుపులు ఎలా సాధ్యం ఆవుతాయో చెప్పక చెప్పే ఆపూర్వమయిన ఉదా హరణలు.

ఒకానొక దొమ్మీకేసులొ 19సార్లు ఆరెస్టువారెంటును సంపాదించిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి–ఉమాభారతి –ఏదోవిజయయాత్రకి బయలుదేరుతున్నట్టు–అనుయాయుల నినాదాలతో హుబ్లీలో ఆరెస్టు కావడానికి భోపాల్‌నుంచిబయలుదేరడం ఒక వింత ఆయితే,నైతికమయిన,గంభీరమైన సామాజిక బాధ్యతని చేపట్టవలసిన దినపత్రికలుఆ ఫొటోని మొదటిపేజీలో–రంగుల చిత్రంగా–ముద్రించడం ఈ జాతికి పట్టి ఆంతిమ దరిద్రంగా భావించవచ్చు.

గడ్డి కుంభకోణంలో తన పరివారంతో సహా సైకిలు రిక్షాతో వూరేగుతూవచ్చి ఆరెస్టయిన లల్లూగారు

ప్రస్తుతం మన మంత్రి [illegible]
నిలదీశారు!!

మొన్న మొన్నటి ముఖ్యమంత్రులు–నీలంసంజీవరెడ్డి,కామరాజనాడార్,జ్యోతి బసు(ఆయన ఇంకా బ్రతికేవున్నారు)–గురించి యిలాంటి కథలు మనం వినలేదు.

దేశం గర్వించవలసిన క్రీడాకారిణి ప్రతిమాకుమారి మాదకద్రవ్యాలని ఉపయోగించి దేశం తలవంచుకొనేటట్టుచేసింది. ఇదీ భారతదేశం సాధించిన ఘనత! ఆమె కోచ్,ఒకప్పటి ద్రోణాచార్య సత్కారం పొందిన పాల్ సింగ్‌సంధూని భారత ప్రభుత్వం బర్తరఫ్ చేసింది.

క్రిందటి నెల మధురై దగ్గర కరిమేడు పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న ఇద్దరు హెడ్ కానిస్టేబుల్స్–పాండి, మురుగేశన్‌అనే ప్రబుద్ధులు– ఆరపాలయం బస్సు స్టాండులో ఆయిదుగురు దొంగల దగ్గర 30 వేల నగదు పట్టుకొని–తాముదొంగతనం చేశారు!

గత పది హేను రోజులుగా నాలో ఒక విచికిత్స. 900 కోట్ల జనాభా వున్న ఈ దేశంలో కనీసం నాలుగు ఒలింపిక్‌పతకాలను సాధించి దేశాన్ని గర్వ పడేటట్టు చెయ్యగలిగిన–నలుగురు–కేవలం నలుగురు–తయారు కాలేక పోతున్నారా అని.బెలారుస్ లాంటి చిన్న దేశం 11 పతకాలు గెలుచుకొంది.క్రొయేషియా నాలుగు పతకాలు. ఆఖరికి పేరు డాగుర్తు చేసుకొంటేనేగాని మనసులోకి రాని ఎరిట్రియా ఒక పతకం సాధించింది. మరి మనకీ గతి ఎందుకు ట్టింది?

సమాధానం– పైన చెప్పిన ఆన్నీనని నా నమ్మకం.మనిషి తన ప్రతిభని,కళని,సామర్ధ్యాన్ని–ప్రపంచ స్థాయికి ఎదిగేటట్టు చెయ్యడానికి ఆద్భుతమైన మానసిక స్థితి ఏర్పడాలి. ఆపూర్వమైన స్ఫూర్తి తన పరిసరాల్లోంచి రావాలి.

ఎమ్మెస్ సుబ్బులక్ష్మి శంకరాభరణం పాడుతున్నప్పటి తాదాత్మ్యానికి, మైకెలాంజిలో దేవిడ్ శిల్పం చెక్కుతున్నప్పటి తాదత్మ్యానికీ,మైకేల్ ఫెల్ఫ్ ఆరో పతకం సాధించేటప్పటి మానసిక స్థితికీ పెద్ద తేడా లేదు. ప్రపంచంలో ఆందరికన్నా ఎత్తుగా నిలబడగలగడం ఒక తపస్సు. ఓ ఆపూర్వమైన లక్ష్యానికి దృష్టి సారింపు. ఓ జాతి శీలానికి ఆది పరాకాష్ట. గొప్ప సాధన.గొప్ప యోగం.

అక్కూయాదవ్‌లూ, విజయలక్ష్మలూ,సయ్యద్‌లూ,మురుగేశన్‌లూ రెచ్చిపోతున్న మురికికూపంలోంచి ఫెల్ఫ్‌లూ,కొమెనెసీలూ,కెల్లీ హొమ్సులూ,ఇరినీ మెరియోనీలూ రారు! రాలేరు!